# పత్రికా ప్రకటన

తేది.04.01.2018.

# అంతర్ రాష్ట్ర చీరల దొంగలు 9 మంది ముఠా అరెస్ట్

***వారి వద్దనుండి సుమారు రూ. 20 వేలు విలువ గల చీరలు స్వాధీనం***

నగర పోలీస్ కమీషనర్ శ్రీ డి.గౌతం సవాంగ్ ఐపిఎస్ గారి ఆదేశాలపై విజయవాడ నగరంలో వివిధ నేరాల నియంత్రణ మరియు నేరస్థుల కథలికలపై పటిష్టమైన నిఘా ఏర్పాటు చేసిన సిసిఎస్ పోలీసులు ది.04.01.18న యనమలకుదురు, లోటస్ మార్ట్, జెండా చెట్టు రోడ్డు వెంకటేశ్వరా టవర్స్‌లోని ముఠా నాయకురాలి ఇంటిలో సమావేశమై ఉన్న తొమ్మిది మంది మహిళలను అదుపులోకి తీసుకుని విచారించడం జరిగింది. విచారణలో వీరు షాపుల్లో చీరలు దొంగిలించినట్లు వెల్లడి కావడంతో వారిని అరెస్ట్ చేసి, రూ.20 వేలు విలువ చేసే 7 చీరలను స్వాధీనం చేసుకోవడం జరిగింది.

<u>అరెస్టు కాబడిన నిందితులు:</u>

**1) విజయవాడ, యనమలకుదురుకు చెందిన కంపా రత్నాలు (40) (ప్రధాన నిందితురాలు)**

**2) విజయవాడ, రామలింగేశ్వర నగర్‌కు చెందిన దేవరకొండ సుభాషిని (37)**

**3) విజయవాడ, రామలింగేశ్వర నగర్‌కు చెందిన దేవరకొండ శారదా (40)**

**4) విజయవాడ, రామలింగేశ్వర నగర్‌కు చెందిన కట్టా యసోదా (40)**

**5) విజయవాడ, రామలింగేశ్వర నగర్‌కు చెందిన సాదుపాటి వెంకటేశ్వరమ్మ (35)**

**6) విజయవాడ, రామలింగేశ్వర నగర్‌కు చెందిన సాదుపాటి తిరుపతమ్మ (28)**

**7) కృష్ణాజిల్లా, జీకొండూరు మండలం, చెవిటూరుకు చెందిన పొన్నూరు మల్లి (30)**

**8) కృష్ణాజిల్లా, జీకొండూరు(మం) చెవిటూరుకు చెందిన చిలుకూరి నాగమణి అలియాస్ బుజ్జి (35)**

**9) గుంటూరు జిల్లా, తాడేపల్లికి చెందిన చదల కనక దుర్గ (30)**

పై మహిళా నిందితులు తొమ్మిది మంది బంధువులు వీరు విజయవాడ పరిసర ప్రాంతాలలో అద్దెకు ఇళ్ళను తీసుకుని నివాసం ఉంటూ వివిధ రకాల ఖరీదైన వ్యకులవలే, వేషదారణలో విజయవాడ మరియు ఇతర రాష్ట్రాల్లో ఖరీదైన చీరల షాపులను దొంగతనం చేయటానికి ఎంచుకుని చీరలను కొనేవారి వలే షాపులలోకి ప్రవేశిస్తారు. అనంతరం షాపువారిని వీరు మాటల్లోపెట్టి ఖరీదైన చీరలను చూపించమని చూస్తున్నట్టు నటిస్తూ చీరలను అవలీలగా వారి చేతివాటం చూపించి చీరలను వారి కొంగులలో దోపుకుని ఎవ్వరికీ అనుమానం రాకుండా అక్కడ నుండి జారుకుంటాడు. ఈ నేపథ్యంలో ది.02.12.2017వ తేది పెనమలూరు పోలీస్‌స్టేషన్ పరిధి తాడిగడప సెంటర్‌లో గల చీరల షాపులోకి ప్రవేశించి అక్కడ ఖరీదైన 7 చీరలను చాకచక్యంగా దొంగిలించి అక్కడ నుండి పరారైనారు.

ఈ క్రమంలో షాపు యజమాని ఇచ్చిన ఫిర్యాదు మేరకు పెనమలూరు పోలీసు వారు కేసు నమోదు చేసి దర్యాప్తు నిమిత్త సిసిఎస్ పోలీసు వారికి పంపడం జరిగింది. విచారణ చేపట్టిన సిసిఎస్ పోలీస్ వారు షాపులోని సిసి కెమేరాలోని ఆధారాలతో నిందితులను గుర్తించడం జరిగింది.

ఈ నేపథ్యంలో సిసిఎస్ పోలీసువారికి రాబడిన సమాచారం మేరకు ది.04.01.18న యనమలకుదురు, లోటస్ మార్ట్, జెండా చెట్టు రోడ్డు వెంకటేశ్వరా టవర్స్‌లోని ముఠా నాయకురాలి ఇంటిలో సమావేశమై ఉన్న తొమ్మిది మంది మహిళా నేరస్తులను అరెస్టు చేసి, రూ.20 వేలు విలువ చేసే 7 చీరలను స్వాధీనం చేసుకోవడం జరిగింది.

--xx--